సంఘాల ఆర్థిక పరిపుష్టిని పరిగణనలోకి తీసుకోవాలి

- అదనపు కలెక్టర్ బీఎస్ లత

జగిత్యాల టౌన్, జనవరి 2: నూతన సహకార సంఘాల ఏర్పాటులో సహకార సంఘాల ఆర్థిక పరిపుష్టిని పరిగణనలోకి తీసుకోవాలని అదనపు కలెక్టర్ బీఎస్ లత పేర్కొన్నారు. జిల్లా కేంద్రంలోని జిల్లా సమీకృత కార్యాలయాల సమావేశ మందిరంలో గురువారం జిల్లా సహకార శాఖ ఆధ్వర్యంలో నూతన ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ఏర్పాటుపై సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో నూతనంగా ఏర్పాటు చేయనున్న సహకార సంఘాలు ఆర్థికంగా పరిపుష్టితో పాటు రైతులకు సేవలందించే దిశగా ఉండేలా ప్రభుత్వానికి ప్రతిపాదనను పంపించాలన్నారు. జిల్లా సహకార అధికారి మనోజ్‌కుమార్ మాట్లాడుతూ, జిల్లాలో కొత్తగా ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ఏర్పాటులో ఆర్థికాంశాలతో పాటు రైతులకు అందుబాటులో ఉండేలా నూతన సంఘాల ఏర్పాటుకు సూచనలు చేయాలన్నారు. జిల్లా వ్యవసాయాధికారి రాంచందర్ మాట్లాడుతూ, జిల్లాలో పెరుగుతున్న వ్యవసాయ సాగుకు అనుగుణంగా నూతన ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు ఏర్పాటు చేయాలన్నారు. నాబార్డ్ డీడీఎం దిలీప్ చంద్ర మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వ మార్గదర్శకాలకనుగుణంగా కొత్త సంఘాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల అధ్యక్షులు, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

మహిళా సంఘాల బలోపేతానికి కృషి చేయాలి

మాట్లాడుతున్న డీఆర్డీవో రఘువరన్

జగిత్యాల/జగిత్యాల రూరల్, జనవరి 2: మహిళా సంఘాల బలోపేతానికి ఐకేపీ సిబ్బంది కృషి చేయాలని డీఆర్డీవో రఘువరన్ సూచించారు. జిల్లా కేంద్రంలోని జిల్లా సమాఖ్య సమావేశ మందిరంలో గురువారం సెర్ప్ సిబ్బందికి మహిళా సమాఖ్యల సర్వసభ్య సమావేశాల నిర్వహణ, నాయకత్వ లక్షణాలు, తదితర అంశాలపై శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా డీఆర్డీవో మాట్లాడుతూ, శిక్షణ పొందిన వారు మండల, గ్రామ సంఘాల్లో ఆడిట్ అయిన తర్వాత ఆడిట్ నివేదికలతో బైలా ప్రకారం, గ్రామ సంఘాల్లో, మండల సమాఖ్యల్లో సర్వసభ్య సమావేశాలు నిర్వహించేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో సెర్ప్ అదనపు ప్రాజెక్ట్ డైరెక్టర్ చరణ్ దాస్, డీపీఎం మానిక్ రెడ్డి, విజయభారతి, మల్లేశం, వెంకటేశ్, వనజ, ఏపీఎంలు, డీఎంజీలు, సీసీలు, సిబ్బంది పాల్గొన్నారు.

ఎమ్మెల్యేను కలిసిన నూతన కార్యవర్గ సభ్యులు

ఎమ్మెల్యేకు పుష్పగుచ్ఛం అందజేస్తున్న నూతన కార్యవర్గ సభ్యులు

జగిత్యాల రూరల్, జనవరి 2: జగిత్యాల రూరల్ మండలం లక్ష్మీపూర్ గ్రామ ఆదర్శ బడుగు బలహీన వర్గాల అభివృద్ధి సంఘం నూతన కార్యవర్గ సభ్యులు గురువారం ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్‌ను క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ చెరుకు జాన్, నాయకులు సత్తిరెడ్డి, రాజిరెడ్డి, వంశీ, సంఘం అధ్యక్షుడు గర్వందుల గంగన్న, ఉపాధ్యక్షుడు గుండారపు రాజేశ్, ప్రధాన కార్యదర్శి ఆకుల గంగాధర్, బండారు స్వామి, గిద్దె రాజనర్సు, తదితరులు పాల్గొన్నారు. అలాగే, ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్‌ను మాజీ ప్రజాప్రతినిధులు, సఖీ కేంద్రం సభ్యులు వేర్వేరుగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమాల్లో మాజీ సర్పంచులు చెరుకు జాన్, రాజేశ్వర్ రెడ్డి, జోగినిపెల్లి మహేశ్వర్ రావు, సఖీ కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

ఎల్వోసీ అందజేత

జగిత్యాల, జనవరి 2: సారంగాపూర్ మండలం కోనాపూర్ గ్రామానికి చెందిన బల్యాల గంగన్న గుండె సంబంధిత వ్యాధితో బాధపడుతుండగా, స్థానిక నాయకులు ఆరోగ్య పరిస్థితిని ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ దృష్టికి తీసుకువచ్చారు. స్పందించిన ఎమ్మెల్యే నిమ్స్‌లో శస్త్ర చికిత్స కోసం రూ. 2 లక్షల ఎల్వోసీ మంజూరు చేయించారు. గురువారం గంగన్న కుటుంబ సభ్యులకు ఎల్వోసీ అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు రాజేందర్ రెడ్డి, తోడేటి శేఖర్ గౌడ్, రమేశ్, మాజీ వైస్ ఎంపీపీ సొల్లు సురేందర్, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థికి అభినందన

మేడిపల్లి, జనవరి 2: భీమారం జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థి బండపల్లి అభిషేక్ హన్మకొండలో జరిగే సీఎం కప్ రాష్ట్ర స్థాయి రన్నింగ్ పోటీలకు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయుడు జవ్వాజి అశోక్, పీఈటీ పెసరి తిరుమలేశ్ గురువారం తెలిపారు. అభిషేక్‌ను మాజీ సర్పంచ్ చెక్కపల్లి అరుణ, మాజీ ఎంపీటీసీ పల్లి అర్జున్, ఏఎంసీ చైర్‌పర్సన్ డిండిగల లావణ్య అభినందించారు. ఈ కార్యక్రమంలో నాయకులు రఘు, రాజు, లక్ష్మి, నర్సయ్య, ఉపాధ్యాయులు ప్రసాద్, శ్రీధర్, నజీమా, సాహేబా, అఫ్సర్, నరేందర్, జయశ్రీ, రమేశ్, నీలిమ, సంధ్యారాణి, రాణి, నవ్య తదితరులు పాల్గొన్నారు.

ఆహార నాణ్యతలో రాజీపడొద్దు

కలెక్టరేట్, జనవరి 2: ప్రభుత్వ విద్యాలయాల్లో ఆహార నాణ్యత విషయంలో రాజీ పడొద్దని, నిర్దేశిత మెనూ ప్రకారం కామన్ డైట్ అందించాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. పిల్లలకు ఉజ్వల భవిష్యత్తు అందించేలా గురుకులాలు, సంక్షేమ హాస్టల్స్ కేజీబీవీలను నిర్వహించాలని, సకల వసతులు ఉండాలని సూచించారు. గురువారం కలెక్టరేట్‌లో జిల్లాలోని రెసిడెన్షియల్ పాఠశాలలు, సంక్షేమ హాస్టల్స్ పర్యవేక్షణపై అదనపు కలెక్టర్ భీమ్యా నాయక్‌తో కలిసి సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఆయా పాఠశాలల్లో ఎంత మంది విద్యార్థులు ఉన్నారు..? ఎంత మంది వంట మనుషులు పని చేస్తున్నారు..? పారిశుద్ధ్య సిబ్బంది, నాణ్యమైన భోజనం, తదితర వివిధ అంశాలపై చర్చించి, అధికారులకు పలు సూచనలు చేశారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED

CHANGE OF NAME

★ I, VANKDOTH SHANTHI, D/o. VANKDOTH KISHAN, R/o. H.No. 4-197, LAXMITHANDA (vi), Mandal & Dist: SURYAPET, T.S-508376. Hereby state that i have chnaged my name as LUNAVATH SHANTHI W/o. LUNAVATH HEMSINGH. For all purposes.
NTK-00000

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 9182 777 571
9182 777 189

కలెక్టర్‌ను కలిసిన ఎమ్మెల్యే

జగిత్యాల, జనవరి 2: జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్‌లో కలెక్టర్ సత్యప్రసాద్‌ను ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్, రాయికల్ మున్సిపల్ చైర్మన్ మోర హనుమాండ్లు కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అలాగే, ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్‌ను డీఎంహెచ్‌వో ప్రమోద్, డీఆర్డీవో రఘువరన్, జిల్లా అధికారులతో పాటు ప్యాక్స్ చైర్మన్లు మహిపాల్ రెడ్డి, సందీప్ రావు, రాజలింగం, రాజి రెడ్డి, ముత్యం రెడ్డి, సీఈవో వేణు కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

సహకార సంఘాలు ఏర్పాటు చేయాలని వినతి

జగిత్యాల రూరల్, జనవరి 2: జగిత్యాలలో గురువారం నిర్వహించిన నూతన ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ఏర్పాటు సమన్వయ సమావేశంలో మోరపెల్లి, జాబితాపూర్ గ్రామాల్లో సహకార సంఘాలు ఏర్పాటు చేయాలని అదనపు కలెక్టర్, జిల్లా సహకార అధికారులకు వినతి పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల విండో చైర్మన్ మైపాల్ రెడ్డి, సీఈవో వేణు, తదితరులు పాల్గొన్నారు.

రోళ్ల వాగు ప్రాజెక్ట్ సందర్శన

రోళ్ల వాగు ప్రాజెక్ట్‌ను పరిశీలించి వివరాలు తెలుసుకుంటున్న ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి

సారంగాపూర్, జనవరి 2: బీర్‌పూర్ మండలంలోని రోళ్లవాగు ప్రాజెక్ట్‌లోకి 1 టీఎంసీ నీటిని విడుదల చేయాలని సీఎం రేవంత్ రెడ్డి, ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి దృష్టికి తీసుకెళ్తానని ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పేర్కొన్నారు. రోళ్లవాగు ప్రాజెక్ట్‌ను గురువారం ఆయన ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, ఇరిగేషన్ శాఖ అధికారులు, మాజీ ప్రజాప్రతినిధులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా విప్ మాట్లాడుతూ, గోదావరి లిఫ్ట్‌పై ఆధారపడి సుమారు 15 వేల ఎకరాలకు పైగా ఆయకట్టు సాగుచేస్తున్నట్లు తెలిపారు. గోదావరి నదిలో నీళ్లు లేకపోవడంతో పంటలు సాగు చేయడానికి రైతులు ఇబ్బందులు పడుతున్నట్లు పేర్కొన్నారు. నీటి సమస్యను సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి ప్రాజెక్ట్‌లోకి 1 టీఎంసీ విడుదల చేసేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, రైతులు, ఇరిగేషన్ అధికారులు పాల్గొన్నారు.

పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రాల పరిశీలన

సారంగాపూర్, జనవరి 2: బీర్‌పూర్ మండలం చిన్నకొల్వాయిలోని ప్రభుత్వ పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రాలను గురువారం ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి సందర్శించారు. పాఠశాల విద్యార్థులతో మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సంచార ముస్లింలకు రూ.6 లక్షలు ఇవ్వాలి

ఇబ్రహీంపట్నం, జనవరి 2: సంచార ముస్లింలకు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి రూ.6 లక్షలు ఇవ్వాలని సంచార ముస్లిం తెగల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు షబ్బీర్ ప్రభుత్వాన్ని కోరారు. మండల కేంద్రంలో గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ, ఇందిరమ్మ పథకంలో ఎస్సీ, ఎస్టీలకు మరో లక్ష అదనంగా ఇస్తామని ప్రకటించిన ప్రభుత్వం సంచార ముస్లింలకు కూడా రూ.6 లక్షలు అందించి ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు.

జగిత్యాలలో ర్యాలీ తీస్తున్న సమగ్ర శిక్షా ఉద్యోగులు

సమగ్ర శిక్షా ఉద్యోగుల శాంతియుత మహా ర్యాలీ

జగిత్యాల, డిసెంబర్ 2: తమ ఉద్యోగాలు రెగ్యులరైజ్ చేయాలని కోరుతూ సమగ్ర శిక్షా ఉద్యోగులు గురువారం శాంతియుత మహా ర్యాలీ నిర్వహించారు. పట్టణంలోని తహసీల్ కార్యాలయం నుంచి పాత బస్టాండ్, కొత్త బస్టాండ్ మీదుగా కలెక్టర్ కార్యాలయం వరకు నిరసన ర్యాలీ చేపట్టారు. తమ న్యాయపరమైన డిమాండ్లను ప్రభుత్వం నెరవేర్చాలని కలెక్టరేట్ ఎదుట నినాదాలు చేశారు. అనంతరం కలెక్టర్ సత్యప్రసాద్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సమగ్ర శిక్షా ఉద్యోగులు మాట్లాడుతూ, ప్రభుత్వం స్పందించి వెంటనే తమ ఉద్యోగాలు రెగ్యులరైజ్ చేయాలని, అప్పటి వరకు పే స్కేల్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. కాగా, సమగ్ర శిక్షా ఉద్యోగులు చేపట్టిన నిరవధిక సమ్మెకు ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి పోలు సత్యనారాయణ మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వం సమగ్ర శిక్షా ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేశారు.

పెన్షనర్ల సమస్యల పరిష్కారానికి కృషి

క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న జిల్లా ట్రెజరీ అధికారులు

జగిత్యాల జనవరి 2: పెన్షనర్ల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని జిల్లా ట్రెజరీ అధికారి సీహెచ్ సోఫియా పేర్కొన్నారు. తెలంగాణ పెన్షనర్స్ సెంట్రల్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు హరి అశోక్‌కుమార్ ఆధ్వర్యంలో సంఘం ప్రతినిధులు గురువారం జిల్లా ట్రెజరీ అధికారికి పుష్పగుచ్ఛం అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పెన్షనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ముద్రించిన క్యాలెండర్లు, డైరీలను ట్రెజరీ అధికారి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ట్రెజరీ అధికారి సోఫియా మాట్లాడుతూ, పెన్షనర్ల సమస్యల పరిష్కారం కోసం అహర్నిశలు కృషి చేస్తున్న హరి అశోక్ కుమార్‌తో పాటు సంఘం ప్రతినిధులను అభినందించారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బొల్లం విజయ్, కోశాధికారి గౌరిశెట్టి విశ్వనాథం, సహాయ అధ్యక్షుడు హన్మంత రెడ్డి, ఉపాధ్యక్షులు వెల్ముల ప్రకాశ్ రావు, ఎండీ యాకూబ్, ఆర్గనైజింగ్ కార్యదర్శి పూసాల అశోక్ రావు, నాయకులు ఎండీ ఇక్బాల్, సయ్యద్ యూసుఫ్, జగిత్యాల యూనిట్ అధ్యక్షుడు రాజేశ్వర్, ధర్మపురి యూనిట్ అధ్యక్షుడు కండ్లే గంగాధర్, మల్యాల అధ్యక్షుడు ఎండీ యాకుబ్, కోరుట్ల అధ్యక్షుడు పబ్బా శివానందం, యాకూబ్ హుస్సేన్, ఎండీ జాఫర్, కరుణ, విజయలక్ష్మి పాల్గొన్నారు.

అంకితభావంతో పని చేస్తేనే గుర్తింపు

అంతయ్య దంపతులను సన్మానిస్తున్న డీఎస్పీ రాములు

ఇబ్రహీంపట్నం, జనవరి 2: ఉద్యోగులు విధి నిర్వహణలో అంకిత భావంతో పని చేస్తేనే ప్రజల్లో మంచి గుర్తింపు వస్తుందని మెట్‌పల్లి డీఎస్పీ రాములు పేర్కొన్నారు. ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్‌లో పని చేస్తున్న హోంగార్డు అంతయ్య ఉద్యోగ విమరణ పొందారు. కాగా, ఎస్ఐ అనిల్ ఆధ్వర్యంలో గురువారం సన్మాన కార్యక్రమం నిర్వహించారు. అంతయ్య దంపతులను డీఎస్పీ రాములు శాలువాతో సత్కరించి, జ్ఞాపిక అందజేశారు. పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే, కలెక్టర్‌ను కలిసిన టీఎన్జీవో నాయకులు

కలెక్టర్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతున్న టీఎన్జీవో నాయకులు

జగిత్యాల టౌన్, జనవరి 2: జిల్లా కేంద్రంలోని ఇందిరాభవన్‌లో ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి, క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్, కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ సత్యప్రసాద్‌ను టీఎన్జీవో జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు మిర్యాల నాగేందర్‌రెడ్డి, అమరేందర్‌రెడ్డి కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం అదనపు కలెక్టర్ బీఎస్ లత, జగిత్యాల ఆర్డీవో మధుసూదన్‌ను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీవో నాయకులు మహమూద్ సాహెబ్‌బాబు, రాజేందర్, రాజేశం, రాములు, మమత, శైలజ, ఇంద్రజ, సుగుణాకర్, మధుకర్, హకీమ్, భువనేశ్వర్, హరిప్రసాద్, మురళి, స్వరూపారాణి, అశోక్‌కుమార్, నాగరాజు, కుమారస్వామి, శరత్, కిరణ్, రియాజ్, ప్రదీప్, లక్ష్మణ్, ఉద్యోగులు పాల్గొన్నారు.

అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడిగా లక్ష్మణ్ కుమార్

రాయికల్, జనవరి 2: ఒడ్డెలింగాపూర్ గ్రామ అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడిగా ఈదుల లక్ష్మణ్‌కుమార్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యాడు. గురువారం జరిగిన ఎన్నికల్లో ప్రధాన కార్యదర్శిగా సుద్దాల శ్యామ్, కోశాధికారిగా మారంపెల్లి రమేశ్, కార్యదర్శిగా వడ్లూరి లక్ష్మణ్, కార్యవర్గ సభ్యులుగా సీపెల్లి లచ్చయ్య, మారంపెల్లి నరేశ్, ఉప్పుగండ్ల ఆనందం, గడ్డం నర్సయ్య, పంగ సురేశ్, వడ్లూరి రాజేశం, సీపెల్లి రాజేశం, వడ్లూరి గంగరాజంను ఎన్నుకున్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

మేడిపల్లి, జనవరి 2: మేడిపల్లి మండలం కొండాపూర్ గ్రామానికి చెందిన కుత్తల నరేశ్ ఆర్థిక ఇబ్బందులతో ఆత్మహత్య చేసుకున్నాడు. నరేశ్ కుటుంబ పరిస్థితిని సోషల్ మీడియా ద్వారా తెలుసుకున్న దాతలు సేకరించిన రూ. 37,300 నగదును గురువారం నరేశ్ భార్య లతకు అందజేశారు.

డిమాండ్లను పరిష్కరించాలని వినతి

ధర్మపురి, జనవరి 2: సమగ్ర శిక్షా ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ గురువారం ధర్మపురిలో తపస్ ఆధ్వర్యంలో ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో తపస్ రాష్ట్ర కార్యదర్శి రొట్టె శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షుడు కాశెట్టి రమేశ్, మండలాధ్యక్షుడు కాశెట్టి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి కనపర్తి సంతోష్‌కుమార్ పాల్గొన్నారు.

చేనేత ఐక్య వేదిక మండల కమిటీ

పెగడపల్లి, జనవరి 2: తెలంగాణ చేనేత ఐక్య వేదిక పెగడపల్లి మండల కమిటీని గురువారం నియమించినట్లు కమిటీ క్రమ శిక్షణ విభాగం రాష్ట్ర అధ్యక్షుడు గాజుల గంగ మల్లేశం పేర్కొన్నారు. కమిటీ మండలాధ్యక్షుడిగా బతికపల్లికి చెందిన ఒల్లాల వెంకటరమణ, యూత్ విభాగం అధ్యక్షుడిగా నందగిరికి చెందిన పన్నాటి గంగాధర్‌ను నియమించినట్లు తెలిపారు.

విద్యార్థులు చదువుపై దృష్టి సారించాలి

ఇబ్రహీంపట్నం, జనవరి 2: విద్యార్థులు చదువుపై దృష్టిసారించాలని జిల్లా కో-ఆర్డినేటర్ చిప్ప సత్యనారాయణ సూచించారు. మండలంలోని గోదూర్, వేములకుర్తి గ్రామాల్లో ప్రభుత్వ పాఠశాలలను గురువారం ఆయన ఎంఈవో బండారి మధుతో కలిసి సందర్శించారు. మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

పోతారంలో బైక్ చోరీ

కథలాపూర్, జనవరి 2: కథలాపూర్ మండలం పోతారం గ్రామంలో బత్తుల హరీశ్‌కు చెందిన బైక్‌ను దొంగలు ఎత్తుకెళ్లినట్లు గ్రామస్తులు గురువారం తెలిపారు. హరీశ్ తన బైక్‌ను రోజు మాదిరిగానే బుధవారం రాత్రి ఇంటి ముందు నిలిపాడు. గురువారం ఉదయం చూసే సరికి కనిపించలేదు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ నవీన్‌కుమార్ పేర్కొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

మారుతీనగర్, జనవరి 2: మెట్‌పల్లి పట్టణంలోని టౌన్-2 పరిధిలో గల కళానగర్, ధోబీఘాట్, సుల్తాన్‌పుర, రాంనగర్, ఆదర్శనగర్, పోలీస్‌స్టేషన్ ఏరియా, ప్రియదర్శనికాలనీ, డీసీఎంఎస్, కొత్త బస్టాండ్, కేడీసీసీ బ్యాంక్, హెచ్‌పీ పెట్రోల్ బంక్ ప్రాంతాలకు శుక్రవారం ఉదయం 9 నుంచి 11 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ట్రాన్స్‌కో ఏఈ రవి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యుత్ వినియోగదారులు గమనించి సహకరించాలని కోరారు.

ఉన్నత లక్ష్యంతో ముందుకు సాగాలి

గంభీరావుపేట, జనవరి 2: పదో తరగతి ఫలితాలు తమ భవిష్యత్‌కు కీలక మలుపుగా ఉంటుందని, ఉన్నత లక్ష్యంతో చదువుతూ ధైర్యంగా ముందుకు సాగాలని ఇంపాక్ట్ ఫౌండేషన్ అధ్యక్షుడు వెంకట్ రావు సూచించారు. మండల కేంద్రంలోని లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో 400 మంది పదో తరగతి విద్యార్థులకు ఇంపాక్ట్ వక్తలతో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వెంకట్‌రావు మాట్లాడుతూ పదో తరగతి పరీక్షలు మరో 75 రోజుల వ్యవధిలో ఉన్నందున ఇప్పటి నుంచి ప్రతి సెకను సమయం తమకు అమ్యూలమైనదేనని వారు సూచించారు. పరీక్షలు అంటే భయంగా కాకుండా ధైర్యంగా చదువుకుని పరీక్షలకు హాజరుకావాలన్నారు. పదో తరగతిలో సాధించే ఉత్తమ ఫలితాలే తమ భవిష్యత్తుకు పునాదులుగా నిలుస్తాయన్నారు. ఇక్కడ మండల విద్యాధికారి గంగారాం, లయన్స్ క్లబ్ అధ్యక్షుడు నేవూరి కమలాకర్‌రెడ్డి, ఇంపాక్ట్ వక్తలు తిరుపతి, సాయిబాబు, సుధాకర్, పరుశరాం, రాచర్ల జూనియర్, గాయత్రి డిగ్రీ కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు.

మిషన్ భగీరథ, అభివృద్ధి పనులపై సమీక్ష

జగిత్యాల, జనవరి 2: జిల్లా కేంద్రంలోని కాంపు కార్యాలయంలో జగిత్యాల, రాయికల్ పట్టణాల్లో మిషన్ భగీరథ, అమృత్ 2.0 అభివృద్ధి పనులపై ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ గురువారం అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, పనుల పురోగతిని తెలుసుకొని, త్వరగా పూర్తి చేయాలని సూచించారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ చిరంజీవి, ఈఈలు సంపత్ రావు, శేఖర్ రెడ్డి, డీఈలు, ఏఈలు, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

విద్యార్థులు మంచి ఫలితాలు సాధించాలి

రాయికల్, జనవరి 2: విద్యార్థులు కళాశాలకు క్రమం తప్పకుండా హాజరవుతూ మంచి ఫలితాలు సాధించాలని జిల్లా ఇంటర్ విద్యాధికారి నారాయణ సూచించారు. రాయికల్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గురువారం ఆయన అల్పాహారం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ జిందం రాజేశ్, డారపు శ్రీనివాస్, దేవేందర్, మనోహర్ రెడ్డి, రవీందర్, రహీం, మోహన్, శ్రీనివాస్, రాజేశ్వర్, గంగాధర్, రాజగోపాల్, గంగాధర్, వెంకటనర్సయ్య పాల్గొన్నారు.

పాఠశాలకు నీటిశుద్ధి యంత్రం వితరణ

నీటిశుద్ధి యంత్రాన్ని ప్రారంభిస్తున్న హెచ్ఎం మారుతి

మెట్‌పల్లి రూరల్, జనవరి 2: మెట్‌పల్లి మండలం వెల్లుల్ల ప్రాథమిక పాఠశాలకు పూర్వ విద్యార్థులు నీటి శుద్ధి యంత్రాన్ని వితరణ చేశారు. 2002-03 పదో తరగతి బ్యాచ్ విద్యార్థులు రూ. 25 వేల విలువైన నీటి శుద్ధి యంత్రంతో పాటు ట్యాంక్‌ను ప్రదానం చేయగా, గురువారం హెచ్ఎం మారుతి ప్రారంభించారు. పూర్వ విద్యార్థులను హెచ్ఎంతో పాటు ఉపాధ్యాయులు అభినందించారు.

పూర్వ విద్యార్థుల చేయూత

రాయికల్, జనవరి 2: భూపతిపూర్ జడ్పీ ఉన్నత పాఠశాల అభివృద్ధికి 2003-04 పదో తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థులు రూ.10 వేల నగదుతో పాటు 13 కుర్చీలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు ఉమ్మెంతల వెంకటరమణి, పూర్వ విద్యార్థులు గోపాలకృష్ణ, గంగాధర్, సంతోష్, తిరుపతి, సతీశ్, ఎస్ఎంసీ మాజీ చైర్మన్ జక్కుల రాజేంద్ర ప్రసాద్, ఉపాధ్యాయులు బొల్లె చిన్నయ్య, మహేశ్, సంజయ్, వేణు, రాజగోపాల్, సురేశ్, కమ్రోద్దీన్, హుస్సేన్, వంశీ తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ మోటారు స్టార్టర్ దగ్ధం

మెట్‌పల్లి రూరల్, జనవరి 2: మండలంలోని మెట్లచిట్టాపూర్ శివారులో గల మల్లన్నగుడి వద్ద బోర్ మోటారుకు సంబంధించిన స్టార్టర్‌ను గుర్తు తెలియని వ్యక్తులు దగ్ధం చేసినట్లు గ్రామస్తులు తెలిపారు. స్టార్టర్ బాక్సుపై పెట్రోలు పోసి కాల్చివేసినట్లు పేర్కొన్నారు. పోలీసులు దుండగులను గుర్తించి చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

శబరిమల యాత్రకు ఆర్టీసీ బస్సు బుకింగ్

అయ్యప్ప భక్తులకు రసీదు ఇస్తున్న డీఎం మనోహర్

కోరుట్ల, జనవరి 2: పట్టణానికి చెందిన కంఠేశ్వర సేవా సమితి అయ్యప్ప స్వాముల బృందం శబరిమల యాత్రకు ఆర్టీసీ బస్సును గురువారం బుక్ చేసుకున్నారు. ఈసందర్భంగా డిపో మేనేజర్ మనోహర్ రసీదును అయ్యప్ప స్వాములకు అందజేశారు. ఆర్టీసీ బస్సులో ప్రయాణం సురక్షితమని, స్వాములు యాత్ర కోసం ఆర్టీసీ సేవల